

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 16-07-2025 పేజీలు : 8





## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- నియోజకవర్గానికి 3200 మంజూరు చేసాం
- కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శం-స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ
- కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలి
- రాయపర్తి పట్టణంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతిః రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం రాయపర్తి పట్టణానికి చెందిన 62 మంది అర్హులైన లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి. పేదవాడి సొంతింటి కల నెరవేరుతున్న శుభ సందర్భంగా పట్టాలు అందుకున్న లబ్ధిదారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని అన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిజమైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు.


వివరాలు 3లో...


# డబ్బులు కొట్టు..
# రేషన్ కార్డు పట్టు

- పేర్లు చేర్చడానికి ఒక రేటు-కొత్త రేషన్ కార్డులకు మరో రేటు
- తహసీల్ కార్యాలయం వద్ద దళారుల దందా - మీ సేవా కేంద్రాల వద్ద ఏజెంట్లు



సంగెం,జూలై15(ప్రజాజ్యోతి): దశాబ్ద కాలంగా ఎదురు చూసిన కొత్త రేషన్ కార్డులకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజండా ఊపిన విషయం తెలిసిందే.గతేడాది కొలువుదీరిన కొత్త ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇస్తామని కొత్త వారిని రేషన్ కార్డులలో నమోదు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.దానికి అనుగుణంగా ప్రజాపాలనలో దరఖాస్తులను కూడా స్వీకరించారు.అయితే ప్రజాపాలనలో ఒక్క వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలంలో వేలకు పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు రావడంతో అధికారులు ఆలోచనలో పడ్డారు.ముందుగా మీ సేవాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులను గుర్తించి రేషన్ కార్డుల మంజూరి, అంతకుముందే పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇప్పుడు ఇదే వ్యవహారం కొందరికీ కాసులు కురిపిస్తుంది.


2 లో..


### డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

## నాలుగు మంది అరెస్ట్

- ఖాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

హసన్‌పర్తి, జూలై -15 (ప్రజాజ్యోతి): డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో కార్డియాలజిస్ట్ డా. అల్లాడి సృజన్, అతని తండ్రి మధుసూదన్, తల్లి పుణ్యవతి, ఇన్‌స్టాగ్రామ్ ప్రమోటర్ బానోత్ శృతి అనే నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.




వివరాలు 7లో...

## హక్కుల సాధనకు ముస్లింలు పోరాడాలి

**- ముస్లిం మైనారిటీలంటే ఓటు బ్యాంకు కాదు**

**- శాంతి ర్యాలీ అనంతరం తహశీల్దార్ కు వినతి**

**- రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాదిక్ అలీ**



**మరిపెడ,జూలై15(ప్రజాజ్యోతి):** సమస్యల పరిష్కారం కోసం మనమంతా సంఘటితంగా వెళ్లి మన వాదంతో ముందుకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్,జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఉద్ఘాటించారు.మంగళవారం మరిపెడ బంగ్లా మండల కేంద్రంలో జిల్లా స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మరిపెడ బంగ్లా మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్,జాతియ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం శాంతియుత ర్యాలీ ఘనంగా జరిగింది.అనంతరం ర్యాలీ గా వెళ్లి మరిపెడ బంగ్లా తహశీల్దార్ కృష్ణవేణి కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.**- రాజ్యాంగ పరిరక్షణ మరిపెడ మండల అధ్యక్షుడుగా అఫ్సర్ (ఫ్రూట్స్)**రాజ్యాంగ పరిరక్షణ మరిపెడ మండల అధ్యక్షుడుగా అఫ్సర్ (ఫ్రూట్స్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అఫ్సర్ (ఫ్రూట్స్) మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మరిపెడ మండలం ముస్లిం పెద్దలకు, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడుసాదిక్అలీకుకృతజ్ఞతలుతెలియజేశారు.ఈకార్యక్రమంలోజహంగీర్ సాబ్,అఫ్సర్ పాషా(ఫ్రూట్స్) సయ్యద్ సర్వర్, యాకూబ్ పాషా,యాకుబ్జానీ,మహబూబ్పాషా,మక్బుల్,అబ్దుల్సత్తార్,సర్దార్,యాకూబ్ అలీ,బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏకలవ్య సంఘం బాధ్యులు

**ఆర్థిక సహాయంగా 6 వేలు అందజేత**



**చెన్నారావుపేట జూలై 15 (ప్రజా జ్యోతి):** బాధిత కుటుంబాన్ని నర్సంపేట నియోజకవర్గ ఏకలవ్య బాధ్యులు పరామర్శించారు..చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి యాకయ్య (96) అనే కురువృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా ఆయన స్వ గృహానికి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు..అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు..మృతునికి రిటైర్డ్ ఎమ్మార్వో భిక్షపతి మాజీ జడ్పీటీసీ వర్ధన్నపేట సారంగపాణి విజయ్ కుమార్ ఎల్లస్వామి కుమారులు ఉన్నారు..కుమార్తె ఉన్నారు.. బాధిత కుటుంబానికి ఏకలవ్య సంఘం మండల అధ్యక్షుడు నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు పులిశేరు జంపయ్య సంఘం బాధ్యులు 6 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్ పాలకుర్తి ప్రభాకర్ పల్లకొండ తిరుపతి పులిశెరు వెంకటేష్ పులిశెరు సమ్మయ్య దుగ్యాల సమ్మయ్య పులిశెరు రాజేందర్ పల్లకొండ సారయ్య రాయపురి పెద్ద సమ్మయ్య సమ్మయ్య పల్లకొండ కార్తీక్ పల్లకొండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నిత్యవసరాలు పంపిణీ చేసిన శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంవరంగల్జిల్లారాయపర్తిమండలముత్తిర్యాలయపల్లి గ్రామంలోనిరుపేద కుటుంబానికి చెందిన మచ్చ వేంకటాద్రి ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య,



వశపాక మల్లయ్య, వశపాక చిన్న యాకయ్య, దోకుడు సొమేందర్, వశపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు కొట్టు..రేషన్ కార్డు పట్టు

**-పేర్లు చేర్చడానికి ఒక రేటు-కొత్త రేషన్ కార్డులకు మరో రేటు-తహసీల్ కార్యాలయం వద్ద దళారుల దందా-మీ సేవా కేంద్రాల వద్ద ఏజెంట్లు**




**సంగెం,జూలై15(ప్రజాజ్యోతి):** దశాబ్ద కాలంగా ఎదురు చూసిన కొత్త రేషన్ కార్డులకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజండా ఊపిన విషయం తెలిసిందే.గతేడాది కొలువుదీరిన కొత్త ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇస్తామని కొత్త వారిని రేషన్ కార్డులలో నమోదు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.దానికి అనుగుణంగా ప్రజాపాలనలో దరఖాస్తులను కూడా స్వీకరించారు.అయితే ప్రజాపాలనలో ఒక్క వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలంలో వేలకు పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు రావడంతో అధికారులు ఆలోచనలో పడ్డారు.ముందుగా మీ సేవాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులను గుర్తించి రేషన్ కార్డుల మంజూరి, అంతకుముందే పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇప్పుడు ఇదే వ్యవహారం కొందరికీ కాసులు కురిపిస్తుంది.ప్రధానంగా రేషన్ కార్డుల కొరకు గత కొన్ని రోజులుగా వసూళ్ల దందా జోరుగా సాగుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా జులై మాసంలో కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అందులో భాగంగా గత నెల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ,పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు,తొలగింపు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు.ఈ నేపథ్యంలో మీ సేవల వద్ద రూ.45 చెల్లించిన వారికి రేషన్ కార్డుల దరఖాస్తులు చేసుకునే ప్రక్రియ ప్రారంభమైంది.మీ సేవలలో దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా రేషన్ కార్డుల మంజూరి పరిశీలన కార్యక్రమం ప్రారంభమైంది.ఇప్పుడు ఈ వ్యవహారంలో దళారులు,ఏజంట్లు ప్రవేశించి పేదల వద్ద అందిన కాడికి దండుకుంటున్నారు.కొత్త రేషన్ కార్డుల మంజూరు బాధ్యత



తమదేనని ఒక్కొక్కరి వద్ద రూ.500వందల నుండి 5000 వేల వరకు వసూల్ చేస్తున్నారు.వారికి మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో పాటు రెవెన్యూలో కింది స్థాయి ఉద్యోగులు తోడయ్యారు.ఇదే ప్రక్రియను రేషన్ కార్డులలో కొత్తగా పేర్ల నమోదు,తొలగింపునకు వర్తింపజేసి వసూళ్ల కార్యక్రమం కొనసాగుతోంది.కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియగా మారింది.దానితో మీసేవ కేంద్రాలు మొదలుకుని తహసీల్ కార్యాలయంలో దళారుల దందా ఎక్కువైంది.ప్రభుత్వం మీసేవలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు ఎలాంటి రుసుం తీసుకోకుండా రేషన్ కార్డులు మంజూరితో పాటు కొత్తగా పేర్ల నమోదును చేపట్టింది.కానీ ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు.దానిని సొమ్ము చేసుకుంటూ దళారులు బహిరంగంగా వసూళ్ల కార్యక్రమానికి తెరదీశారు.మీ సేవా కేంద్రాలను మొదలుకుని తహసీల్ కార్యాలయాల వద్ద ఏజంట్లు,దళారులు తామే రేషన్ కార్డులు ఇప్పిస్తామని కొత్త పేర్లు నమోదు చేయిస్తామని వసూళ్ళకు తెగబడ్డారు.ప్రస్తుతం రేషన్ కార్డుల జాతర తహసీల్ కార్యాలయాల వద్ద కొనసాగుతుంది.

## చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షునిగా బాల్నే వెంకన్న**



**చెన్నారావుపేట జూలై15( ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.వర్కింగ్ ప్రెసిడెంట్స్ :- అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్,మండల అధికార ప్రతినిధి: కంది కృష్ణ చైతన్య రెడ్డి ప్రధాన కార్యదర్శులు: భూక్య రవీందర్ నాయక్, మాదారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు :- కుసుమ నరేందర్, చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, బానోతు గణేష్, నమిండ్ల సురేష్.కార్యదర్శి:- సాదు నర్సింగరావు ప్రచార కార్యదర్శి :భూక్య కిషన్ సహాయ కార్యదర్శి:-బానపురం రాజు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి-నియోజకవర్గానికి 3200 మంజూరు చేసాం
- కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శం-స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ
- కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలి
- రాయపర్తి పట్టణంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతిః**
రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం రాయపర్తి పట్టణానికి చెందిన 62 మంది అర్హులైన లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి.పేదవాడి సొంతింటి కల నెరవేరుతున్న శుభ సందర్భంగా పట్టాలు అందుకున్న లబ్ధిదారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని అన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిజమైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు, ఇప్పటివరకు నియోజకవర్గంలో 3200 ఇండ్లు మంజూరు చేసామని, రానున్నా రోజులలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందిస్తామని అన్నారు,అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలందరికీ అందించడానికి కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశానికే ఆదర్శనీయమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుంది అని తెలిపారు,ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, ప్రజలందరూ ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు,స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు,పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట ఈకార్యక్రమంలోఅధికారులు ఎంపీడీవో కిషన్ , తాసిల్దార్ శ్రీనివాస్, ఏపీ ఓ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా మ్యా నాయక్, నంగునూరు అశోక్, మహేందర్ రెడ్డి, కృష్ణమాచారి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి,మహిళాకాంగ్రెస్‌నాయకురాలు మునీతలబ్ధిదారులు, స్థానిక ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## -ఝాన్సీరెడ్డిపై దుష్ప్రచారం చేసే అర్హత తిరుపతిరెడ్డికి లేదు




**తొర్రూరు, జులై 15 ( ప్రజా జ్యోతి ):**
కాంగ్రెస్ పార్టీలో నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర యువ నాయకులు నరేందర్ పవార్ లు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తున్నామని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అమెరికాలో విలాసమైన జీవితాన్ని వదిలి సేవలందిస్తున్న ఝాన్సీ రెడ్డి పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఝాన్సీ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయలేదని అన్నారు.పార్టీ హద్దులు దాటితే ఎంతటి వారైనా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. అనేక సమావేశాలలో తిరుపతిరెడ్డి నా వారసుడని ఝాన్సీ రెడ్డి చెప్పిందని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కాకుండా ఆయనను గుర్తించిందన్నారు. ఆమెపై దుష్ప్రచారం చేశాడని, ఝాన్సీ రెడ్డిని పాత,కొత్త అనడానికి,ప్రశ్నించే అర్హత తిరుపతి రెడ్డి లేదన్నారు. తిరుపతి రెడ్డి టీం సభ్యుల ఆటలు ఝాన్సీ రెడ్డి దగ్గర సాగవున్నారు.ఝాన్సీ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన కొంతమంది ఆమెపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఝాన్సీ రెడ్డిని మోసం చేసేందుకే కొంతమంది కాంగ్రెస్ పార్టీలో వచ్చారని, ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరుకోరని హెచ్చరించారు.

**పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురి బహిష్కరణ**

కాంగ్రెస్ పార్టీలో ఉండి వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగు మల్లేష్ గౌడ్, చిట్టిమల్ల మహేష్, జాటోత్ బాలు నాయక్, ఎద్దు మహేష్, ధర్మారపు శ్రీనివాస్, వంశీకృష్ణ, జీనుగా రవీందర్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేసినందుకు టిపిసిసి ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి జాన్స్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, రాయపర్తి,పెద్దవంగర మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,రెంటాల గోవర్ధన్ రెడ్డి,రామచంద్రయ్య,అచ్చిరెడ్డి, చెవిటి సధాకర్, గుండాల నర్సయ్య,ధరావత్ సోమన్న, వెంకటాచారి, దొంగరి శంకర్,రాజేష్ యాదవ్, సోమిరెడ్డి, అభిరాం, వెలుగు మహేశ్వరి,అనిత రాణి,మహేష్ యాదవ్, పరుశురాములు,నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## - సబ్ కలెక్టర్ మాయంక సింగ్

**మహాముత్తారం,జూలై 15. ప్రజాజ్యోతిః** కాటారం సబ్ కలెక్టర్ మాయంక సింగ్ మంగళవారం మహాముత్తారం తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.భూభారతి సంబంధిత సమస్యల గురించి సమీక్షించారు.దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

## - వైద్యాధికారి రహీల్

**వాజేడు, జులై 15, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల చింతూరు గ్రామంలో వైద్యాధికారి రహీల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరం, దగ్గు, జలుబు, వివిధ రకాల వ్యాధులు ఉన్న 40 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఇద్దరు గర్భవతులను పరీక్షించి పోషక ఆహారం యొక్క ఆవశ్యకత గురించి తెలిపి ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే కాన్పు చేయించుకోవాలని, సుఖ ప్రసవం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనంతరం వైద్యాధికారి రహీల్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు రాకుండా ఉంటాయని, దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, ఏదైనా అస్వస్థత, జ్వరం వచ్చినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. వైద్య సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా క్రమం తప్పకుండా గ్రామాలలో ఇంటింటిని సందర్శన చేస్తూ వ్యాధుల తీవ్రతను ముందే గుర్తించి తగు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే కడేకల్ గ్రామం మలేరియా ప్రభావిత ప్రాంతం కావడంతో పాటు అంతర్రాష్ట్ర సరిహద్దుకు దగ్గర ఉండి ఆ రాష్ట్ర ప్రజలతో బంధుత్వం కలిగి ఉండడంతో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించేందుకు 150 మందికి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జయంతి లాల్, శ్రీను, ఏఎన్ఎం శారద, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలి

## - టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

**మరిపెడ,జూలై15(ప్రజాజ్యోతి):**టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన క్యాంపెయిన్ లో మురళి కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని పెండింగ్ లో ఉన్న డిఏ లను క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎస్సీ,ఎస్టీగురుకుల పాఠశాలలను సందర్శించి అశాస్త్రీయంగా ఉన్నటువంటి, విద్యార్థులకు తీవ్ర ఒత్తిడికి లోను చేస్తున్న గురుకుల పాఠశాల సమయాన్ని మార్చాలని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు కూడ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,కేర్ టేకర్ మరియు వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు.కేజీబివి ఉపాధ్యాయులకి మినిమం టైం స్కేల్ మంజూరు చేస్తూ వారిని రెగ్యులరైజ్ చేయాలాని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనార్ధనా చారి మండల అధ్యక్షుడు లింగా నాయక్,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు,కోశాధికారి కొండా రాష్ట్ర,మండల కమిటీ సభ్యులు నాగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్ ధర్నాలో పాల్గొన్న టేకుమట్ల మండల నాయకులు

**టేకుమట్ల జులై 15 ప్రజాజ్యోతి న్యూస్:**
బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో 42% శాతం బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పించి ఎన్నికలునిర్వహించాలని బీసీపీఫ్ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్నమహాధర్నా కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తో కలిసి టేకుమట్ల మండలం బీసీ నాయకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలం బిసి నాయకులు నేరెళ్ల రామకృష్ణగౌడ్,గట్టు రవీందర్ గౌడ్,నిమ్మల స్వామి,చంద్రగిరి




సంపత్,తాళ్ల రాజేందర్,తోట సాగర్, గురుట్ల కిరణ్ తదితరులుపాల్గొన్నారు.

# టూరిజం కార్మికుల సమస్యలపై స్పెషల్ చీఫ్ సెక్రెటరీకి మెమోరాండం

**భీమదేవరపల్లి జూలై 15 (ప్రజాజ్యోతి):**
సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టూరిజం కార్మికుల సమస్యలపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ మెమోరాండం అందించారు. మంగళవారంతెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) యూనియన్ గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చాడవెంకటరెడ్డి నాయకత్వంలో అధ్యక్షులు వి.యస్.బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళితో కూడిన ప్రతినిధి బృంధం టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయస్ రంజన్‌ను తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లో కలిసి కార్మికుల సమస్యలపై మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరి క్రాంతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. జయస్ రంజన్ స్పందిస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసే విధానం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం కాబట్టి దీనిపై ప్రభుత్వమే



స్పందిస్తుందని తెలుపుతూ మిగిలిన సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ, 61 సంవత్సరాల సర్వీసు సమస్యలపై ఆలోచించి సానుకూలమైన నిర్ణయం చేస్తామని తెలియ చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రెటరీని కలిసిన వారిలో ఉడుత రమేష్, మౌలాలి, గోపి, నాజర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ చేసిన వ్యక్తికి 2 సంవత్సరాల జైలు శిక్ష

**శాయంపేట జూలై 15 ప్రజాజ్యోతి:**
ప్రజలతో చిట్టీలు కట్టించుకొని ప్రజలను మోసం చేసిన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, 5000 వేల రూపాయల జరిమానా విధించిన కోర్టు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అప్పయ్య పల్లె గ్రామానికి చెందిన డోలే రామారావు తండ్రి వీరయ్య అను అతను 2022 సంవత్సరంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలను చిట్టీలు వేస్తున్నానని నమ్మించి మోసం చేయగా బాధితులు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. అప్పటి ఎస్సై వీరభద్ర రావు విచారణ జరిపి చార్జ్ షీట్ ఫైల్ చేశారు.ఫ్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ హన్మకొండ మేజిస్ట్రేట్ పట్టాభి రామారావు మంగళవారం సాక్షాలను విచారించిన అనంతరం సదరు ముద్దాయి రామారావు కి 2 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష మరియు 5000 వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. ఇట్టి కేసులో సాక్షులను విచారించడంలో సహకరించిన పిపిసి రాము జేడీ ని, బాధితులకు న్యాయం జరిగేలా ఇన్వెస్టిగేషన్ చేసిన ఎస్సై వీరభద్రరావు కి మరియు సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకి శిక్ష పడేలా చేసిన పరమేశ్వరి వాషి ని కోర్టు విధులను సక్రమంగా నిర్వర్తించిన సికెందర్ దామెర కోర్ట్ కానిస్టేబుల్ ని పరకాల ఏసీపీ సతీష్ బాబు, సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై కొంక అశోక్ వారిని అభినందించారు.

# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**-మాజీ ఎంపీపీ. బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వై కుమార్ గౌడ్**




**రఘునాథపల్లి, జులై 15 ( ప్రజాజ్యోతి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎంపీపీ భారత రాష్ట్ర సమితి స్టేషన్ గణపురం నియోజకవర్గ ఇంచార్జ్ వై కుమార్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు రఘునాథపల్లి మండలం నుండి వివిధ వాహనాల్లో వై కుమార్ నాయకత్వంలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీసీలకు అన్యాయం జరుగుతుందనే భవనతో బిఆర్ఎస్ ధర్నా చేపట్టిందన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదిస్తేనే విషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసేందుకు చేసే కుట్రేనని ఆయన విమర్శించరు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి మాజీ ఎంపిటిసి గవాని నాగేశ్వరరావు, బండి కుమార్,ముప్పిడి సాంబ,పెరబోయిన పరుశరామ్, బాల్నే పరుశరామ్,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మహాధర్నా కు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



**శాయంపేట జూలై 15 ప్రజాజ్యోతి:**
హైదరాబాదులో జరగబోయే బీసీల మహాధర్నకు మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతుగా ధర్నాకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించి ఎలక్షన్స్ నిర్వహించాలి అన్నారు.అదేవిధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా విద్యా ఉద్యోగలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఇందిరా పార్క్ హైదరాబాద్ లో జరుగుతున్న బీసీ ల మహాధర్నా ను విజయవంతం చేయడమే మా లక్ష్యం అన్నారు.

# బాలికల హాస్టల్ కు వాటర్ ఫిల్టర్ బహుకరణ

**శాయంపేట జూలై 15 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని వెనుకబడిన



తరగతుల బాలికల హాస్టల్ కు శాయంపేటకు చెందిన క్రీస్తు శేషులు బాసని శంకరయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు వినయ భూషణ్ శైలేష్ కుమార్ వాటర్ఫిల్టర్ ను బహుకరించారు. ఈ మేరకు శంకరయ్య సోదరుడు భాసని సుబ్రహ్మణ్యం మంగళవారం హాస్టల్ కు వెళ్లి 25 వేల విలువగల వాటర్ ఫిల్టర్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుష్మాకు అందజేసి ఫిట్టింగ్ చేయించి హాస్టల్ బాలికలకు పరిశుభ్రమైన తాగునీరు కోసం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ బాలికలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**శాయంపేట జూలై 15 ప్రజా జ్యోతి :**
శాయంపేట గ్రామానికి చెందిన నాలికె బిక్షపతి తండ్రి నాలికె నరసయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు,విషయం తెలుసుకున్న బిక్షపతి స్నేహితులు 11 వేల రూపాయలను ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్ మార్త సుమన్ బాసని రవి పోలబోయిన రాజేందర్ మాదారపు సూర్యప్రకాష్ ఎండీ అంకుశావళి మరియు బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో యువ నైపుణ్యాల దినోత్సవం

**భీమదేవరపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ మోడల్ స్కూల్,



ముల్కనూర్, భీమదేవరపల్లి లో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం కార్యక్రమం ఘనంగా మంగళవారం మోడల్ స్కూల్లో భాగంగా పాఠశాల లో సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రాయింగ్ పోటీ, రాంప్ వాక్ ఇతర కార్యక్రమాలుఘనంగానిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో అందిస్తున్న వృత్తి విద్య, బ్యూటీ , వెల్నెస్, టూరిజం హాస్పిటాలిటీ పట్ల వివిధ నైపుణ్యాలలో శిక్షణ పొందుతూన్నారు. వివిధ రకాల పోటీలలో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ ప్రోగ్రామ్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ రహమాన్,వృత్తి విద్యా ఉపాధ్యాయులు సందీప్, సంధ్య , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మీయత అనుబంధానికి ప్రతీక కొమురయ్య దంపతులు

**- అంబరాన్నంటిన షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు - భారీగా తరలివచ్చిన బంధుమిత్రులు**

**- కొమురయ్య గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి**

**- డిఆర్డిఏ సీసీ గోలి కొమురయ్య, బిఏఎం రామచంద్రయ్య, లెక్చలేర్ విజయలక్ష్మీ**

**వరంగల్ సిటీ, జూలై 15 (ప్రజాజ్యోతి):**
ఎర్ర మరియా–కొమురయ్య దంపతులు ఆత్మీయత, అనుబంధానికి ప్రతీక అని డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కాజీపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ఏ, రామచంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రంగసాయిపేట లెక్చరర్ బరుపట్ల విజయలక్ష్మిలు అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ నగరంలోని 17వ డివిజన్ కిలా వరంగల్ మండలం బొల్లికుంట పరిసర ప్రాంతమైన రామకృష్ణ పురంలో ఎర్ర మరియా కొమురయ్య పుణ్య దంపతుల షష్టిపూర్తి మహోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేసుకున్నారు. మరియా–కొమురయ్య మనువలు మనవరాలులు మునిమనువలు ముని మనవరాలులు ఆహ్లాధకరమైన వాతావరణంలో డీజే చప్పులతో ఆటపాటలతో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెర్ప్ డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య తోపాటు ఎఫ్సి ఐబిఏఎం రామచంద్రయ్య గౌడ్ జూనియర్ లెక్చలేర్ విజయలక్ష్మిలు మాట్లాడుతూ... కొమురయ్య చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోవడంతో అక్కాచెల్లెలను



పెళ్లిలు చేయడమే కాకుండా తన కూతురులు, కుమారులతోపాటు అన్నదమ్ముల కుటుంబాలను కూడా చేరదీసి ప్రయోజకులను చేయుటకు ఎంతగానో కృషి చేసినట్టు తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే, నేడు మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు సంపూర్ణ సహకారంతో గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇప్పించి, ఇండ్లు నిర్మించుటకు ఎనలేని సేవలు కొమురయ్య చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ షష్టిపూర్తి మహోత్సవ వేడుకలకు డాన్ బాస్కో ఇన్స్టిట్యూట్ ఫాదర్ జైపాల్ రెడ్డి బొల్లికుంట మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర రామచందర్ వివిధ ప్రభుత్వ ప్రవేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్ల సుధీర్ రెడ్డి

**రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతి:**
మండలంలోని పూకళ్ళ గ్రామంలో ఇటీవల వివిధ ఆనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఊ కళ్ళు గ్రామంలోబూడిద రవి తండ్రి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలేపాక ఎల్లయ్య, బాలగాని యాదగిరిగ కుటుంబ సభ్యులను పాలసోములు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు అలాగే పాల సొమ్ములు, కందుకూరి సుజాత కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గట్టిగల్లు గ్రామంలో ఇటీవల మరణించిన మే రుగు వీరమ్మ చిత్రటానికి



పూలమాలవేసి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ఉపఅధ్యక్షులు వల్లపు కుమార్, ముఖ్య నాయకులు ఉల్లెంగల నరసయ, ఎండి నయీమ్, చిర్ర మల్లయ్య, ఐ రెడ్డి ఎల్లారెడ్డి, సంతోష్, డీజే సీను పాల శీను నరసింహుల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటినుంచి విధిగా చెత్త సేకరణ జరగాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- 37,38 డివిజన్ లలో క్షేత్ర స్థాయిలో శానిటేషన్ తనిఖీలు**



**వరంగల్ సిటీ, జూలై 15(ప్రజాజ్యోతి):**
ప్రతీ గడప,ఇంటి నుండి విధిగా చెత్త సేకరణ జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం నగర పరిధిలోని 37,38 డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతంలో కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించి నిర్వహణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని తెలిపారు. ప్రతి డివిజన్ లో ఇద్దరు జవాన్ లు మాత్రమే విధులు నిర్వహించాలని, ఆయా డివిజన్లలో పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో జవాన్లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిబ్బంది హాజరు నిర్వహణ పారదర్శకంగా కొనసాగాలని పేర్కొన్నారు. నిర్దేశించిన ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లక్ష్యాలను జవాన్ లు చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఏంహెచ్ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలు వద్దు-నగదు ఇవ్వండి

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్**

**గణపురం ప్రజాజ్యోతి జులై 15:**ప్రతి సంవత్సరం ప్రభుత్వం



మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తున్న సంగతి తెలిసిందే.. ప్రభుత్వం మత్స్యకారులకు లబ్దిచేకూరె విధానంలో ఒక గొప్ప ప్రతిష్టత్మక నిర్ణయం తీసుకోని ఉచిత చేప పిల్లల పథకం ముందుకు పోతుంటే. దానిని కొందరు కాంట్రాకర్లు నాసి రకం నాణ్యతలో నిబంధనలు పాటించకుండా చేప పిల్లల సరఫరా చేస్తున్నారు. ఈ విషయంపై గత సంవత్సరం అసెంబ్లీ వేదికగా చాలా విమర్శలు వచ్చాయి.. అందుకని ఈ సారి ప్రభుత్వం మా మత్స్యకారుల పట్ల చొరవ చూపి ఉచిత చేప పిల్లల బదులు నేరుగా మా సహకార సంఘాలకు నగదు బదిలీ చేస్తే మంచి నాణ్యతతో కూడిన చేప పిల్లలను తెచ్చి పోసుకుంటామని ఆకుల సుభాష్ ముదిరాజ్ మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారిని ప్రభుత్వన్ని కోరారు.

## మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు**



**గణపురం ప్రజాజ్యోతి జూలై15:**
చాతరాజు పల్లి గ్రామంలో మండల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు కావున వారి కుటుంబ సభ్యులు మండల కిష్టయ్య మండల సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ సర్పంచ్ చాతరాజు స్వప్న శ్రీధర్ మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ రుకియా అస్లాం వారి వెంట కామాటం ప్రభాకర్ రావు చాతరాజు భాస్కరావు మంకు జగన్ మోహన్ రావు డాక్టర్ సంతోష్ హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడి కరుణ కోసం గణపురం రైతుల కప్పతల్లి ఆటలు

**పుర వీధుల్లో పట్టాభిరాముని ఊరేగింపు**

**గ్రామదేవతలు పోచమ్మ తల్లి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు**



**గణపురం ప్రజాజ్యోతి జులై 15:**
వర్షాలు కురవాలి వాన దేవుడా చెరువులు సమృద్ధిగా నిండాలి వాన దేవుడా అంటూ రైతులు కప్పతల్లి ఆటలు ఆడారు. వర్షాకాలం చివరి దశకు చేరుతున్నా జూలై మాసం కొనసాగుతున్నా వర్షాలు పడక నిరాశతో ఉన్న గణప సముద్రం సరస్సు అయకట్టు రైతులు మంగళవారం కప్పతల్లి ఆటలు ఆడారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయం నుండి సీతా, లక్ష్మణ సమేత పట్టాభిరాముడిని ఊరేగింపుతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం గ్రామ దేవతల పూజలు నిర్వహించి పురవీధుల గుండా కొనసాగిన కప్పతల్లి ఆట పోచమ్మ తల్లి దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పడాలని రైతులు వరుణ దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు కేరాఫ్ అడ్రస్ గండ్ర వెంకటరమణారెడ్డి

**- నియోజకవర్గంలో ఇసుక క్వారీలు లేకుండా చేసిన చరిత్ర ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి అధ్యక్షులు**



**టేకుమట్ల జులై 15 ప్రజాజ్యోతి న్యూస్:**
ఇసుక క్వారీలు నడిపించి అమాయక ప్రజల ప్రాణాలు తీసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకరమణారెడ్డి.పోరాటం చేసి ఈ ప్రాంతంలో ఇసుకక్వారీలులేకుండా తరిమి కొట్టిన చరిత్ర ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజల ప్రాణాలను తీస్తూ, ప్రకృతి వనరులను దోచుకుంటు అక్రమ దందాలుచేసి,నియోజకవర్గం నిరుపేదల ఇంటి నిర్మాణం కోసం ప్రజా ప్రభుత్వంతక్కువ ధరకఇసుకనందిస్తుంటే ఓర్వలేక అక్రమ ఇసుక రవాణా ఆపాలంటు ధర్నాలు చేయడానికి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కి దందాలోభాగస్వామ్యులైనబిఆర్ఎస్ నాయకులకు కొంచెం అయినా సిగ్గు ఉండాలే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి టేకుమట్ల మండలంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని నిరసన కార్యక్రమం చేయడాన్ని,మండల కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు సతీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సతీష్గౌడ్మాట్లాడూతుగండ్రవెంకటరమణారెడ్డిగతంమర్చిపోయారని 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టార్జితం తో గెలిచి అధికార బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయి విచ్చలవిడిగా ఇసుక క్వారీలను నడిపి రోజు వందలాది లారీల లో అక్రమంగా ఇసుక తరలించి,ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగండి పోవడానికి ప్రధాన కారణం గండ్ర వెంకట రమణారెడ్డి అని అన్నారు. నియోజకవర్గంలో ఇసుక మాఫియాకి కేరాఫ్ అడ్రస్ గా వెంకటరమణారెడ్డి చెరగని ముద్ర వేసుకున్నాడన్నారు.ఆ నాడు ప్రతిపక్ష నాయకుడైన గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి ఇసుక క్వారీలకు వ్యతిరేకంగా టేకుమట్ల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక క్వారీలు మూతపడే వరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని కొనసాగించి,ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు అంధకారం కావద్దని ఎన్నో నిరసన కార్యక్రమాల ద్వారా విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక క్వారీలనుమూయించడంతోపాటు,దళారులను ఈ ప్రాంతం నుంచి తరిమికొట్టడంజరిగిందని సతీష్ గౌడ్ గుర్తు చేశారు.కానీఇసుక క్వారీ యజమానులు దగ్గర కమీషన్లకు కక్కుతి పడ్డ మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మన ప్రాంతాన్ని పణంగా పెట్టి వేలాది లారీల లో మన సంపదనుఅక్రమార్కులకు దోచిపెట్టాడని విమర్శించారు. నేడు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చౌక ధరలో ఇసుక దొరకాలని ఫ్రీ టోకెన్ల ద్వారాప్రతిమండలానికి ఒక రేటు ఫిక్స్ చేసి అధిక ధరలకు ఎవరైనా ఇసుక అమ్మితే కంప్లైంట్ చేయాలనిబహిరంగంగా చెప్పి,లబ్ధిదారులకు తక్కువ ధరకు అందాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే చేస్తుంటే,ఓటమితో ఉనికి కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి,నెలకోసారి రెండు నెలలకోసారి వస్తు తన ఉనికి చాటుకోవడానికి ఉనక దంపుడు వేషాలు వేస్తే ఇక్కడి ప్రజలు గమనిస్తున్నారనిహెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమకారులను అణగదొక్కిన నీవు ఓటమి పాలు కాక తప్పదని,ముందుగాపార్టీలోనివర్గపోరునుసరిచేసుకోవాలనిహితు వుపలికారు. బీసీ నాయకుడైన అసలైన ఉద్యమకారున్ని అణచివేసే కుట్రలో భాగంగా బిఆర్ఎస్ పార్టీని రెండు వర్గాలుగా విడదీసి ఒక వర్గాన్ని పోషిస్తూ ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టిన ఘనత రమణారెడ్డి అని అన్నారు. ఉద్యమ కారులను అణచివేయాలనిచూసితటమినితానేతెచ్చుకున్నాడని,ఉద్యమకారులఉసురుతాకిజీవితంలో కూడ తాను గెలిచేదే లేదన్నారు.ఈ రోజు నీతులు పలుకుతూ అక్రమ కేసులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు పెడుతున్నారని గండ్ర వెంకటరమణారెడ్డి ఖబర్దార్,అక్రమ కేసులకు,దందాలకు కేరాఫ్ అడ్రస్గండ్రవెంకటరమణారెడ్డిఅనిఈప్రాంతప్రజలుమర్చిపోలేదన్నవిషయాన్నిగుర్తుంచుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం,ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య,మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,మండల నాయకులు,కోయల చిరంజీవి,పోల్దాసరి రాజేశం,వంగ నరేష్.వంగ కుమారస్వామి,ఎండి ఖాదర్,కొరే చెందు,నానవేణి రాజు, అల్లం ఓదెలు,గొల్లపల్లి వెంకటేశ్వర్లు,గజ్జి రమేష్,గోనే శీను,బొమ్మ ప్రకాష్,నాయకులు కాసాని రాజు కుమార్.పైడిపెల్లి కిరణ్.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం



**వరంగల్ సిటీ, జూలై 15 (ప్రజాజ్యోతి):**
యువ పరివర్తన్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. అకాడమీ ఏరియా మేనేజర్ కే నరేష్ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వరకు పెద్ద ఎత్తున యువకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందడంలో యువ పరివర్తన్ అకాడమీ సహాయపడుతుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్స్ వంటి సాంకేతిక నైపుణ్యం పెంపుదలకు కృషి చేస్తున్నది. ఈ విధంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యువ పరివర్తన్ అకాడమీ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. 18నుండి 35ల మధ్య వయసు గల నిరుద్యోగ యువతీ యువకులకు అనేక రంగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్మెంట్స్ సైతం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ కే నరేష్, సెంటర్ మేనేజర్ మౌనిక, రంజిత్, భాస్కర్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గుట్ట భూమి కబ్జాకు యత్నం

**- గుట్టు చప్పుడు కాకుండా బండ రాళ్ళు తొలగింపు**

**- గ్రామస్తుల ఫిర్యాదు రెవెన్యూ సిబ్బంది రాక**





**- హిటాచి పొక్లైనర్ సీజ్ చేసి పనులు నిలిపివేసిన వైనం**

**మరిపెడ,జూలై15(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 301లోని సుమారు 29ఎకరాలు జానాల గుట్ట,రాళ్లతో కూడిన ప్రభుత్వ భూమి కలిగి ఉంది.ఈ గుట్టకు లాలుమియా అనే వ్యక్తి కొంతకాలంగా రాళ్లను కొట్టుకొని జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో గుట్ట సమీపంలోని ఓ వ్యక్తి ఇట్టి ప్రభుత్వ భూమిపై కన్నేశాడు.దీంతో రాళ్లు కొట్టే వ్యక్తితో ఆ వ్యక్తి కలిసి గుట్ట భూమి భూ కబ్జాకు ప్లాన్ చేసుకున్నారు.ఇందుకోసం గ్రామంలోని కొందరు పెద్దలు ఆమ్యామ్య పుచ్చుకొని వీరికి సహకారం అందిస్తున్నట్లు తెలిసింది.ఇంకేముంది సుమారు రెండు ఎకరాల భూమిలో హిటాచి పొక్లైనర్ తో భూమిలో నుంచి పెద్దపెద్ద రాలను తొలగించే పనులు చేపట్టారు.మూడు రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా ఈ రాళు తొలగించే తథాంగం తెరలేపినట్టు తెలుస్తుంది.అప్పటికే రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలోని వందలాదిరాళ్లు తొలగించారు.ఈ విషయం మంగళవారం గ్రామస్తులకు తెలియడంతో ఒక్కసారిగా సంఘటన స్థలానికి చేరుకున్నారు.అక్కడ జరుగుతున్న పనులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.గ్రామస్తుల సమాచారం మేరకు రెవిన్యూ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు.అక్కడ రాళ్లు తొలగిస్తున్న హిటాచి నీ అడ్డుకొని సీజ్ చేశారు. అదేవిధంగా అక్కడ రాళ్లు కొట్టే పనులను కూడా సిబ్బంది నిలిపివేయించారు.గతంలో కూడా కబ్జాకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నట్లు తెలిసింది.ఏకంగా గుట్ట భూమిని రాళ్ల పేరుతో కబ్జాకు యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయాన్ని మరిపెడ తహసిల్దార్,తొర్రూర్ ఆర్డీవో,జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## రైతులు విద్యుత్తు ప్రమాదాల నివారణ కోసం

# నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ మోటార్లను వాడాలి

**- విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం రైతులు నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ కలిగిన మోటార్లనే వాడాలని వర్ధన్నపేట**

**- ట్రాన్స్ఫార్మర్ల వద్ద సిబ్బందికి తెలవకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దుప్రమాదాలకు గురికావద్దు**

**- ఇండ్లలో బట్టలు ఆరేయడానికి ఐరన్ తీగలను ఉపయోగించవద్దువర్ధన్నపేట విద్యుత్ ఏడిఈ నటరాజ్**

**రాయపర్తి జులై 15 ప్రజాజ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామంలో ఉత్తర విద్యుత్తు సంస్థ తెలంగాణ ఆపరేషన్ డివిజన్వివరంగల్ రూరల్ రాయపర్తిర సెక్షన్లో విద్యుత్ శాఖ బిపొలం బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.గాయపర్తి గ్రామంలో ఎస్ ఎస్ 40 దగ్గర పొలం బాట కార్యక్రమం నిర్వహించిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట డివిజన్ ఏ.డి.ఈ నటరాజ్ హాజరై మాట్లాడుతూ రాయపర్తి రైతులు నాణ్యమైన ఐ ఎస్ ఐ మార్క్ గల మోటర్లు మరియు స్టాటర్లు తీసుకోవలెను అని ప్రతి మోటర్కు కెపాసిటర్ బిగించుకోవడం వలన నాణ్యమైన విద్యుత్తు రావడం జరుగుతుంది అన్నారు. దీనివల్ల మీకు ఎలాంటి మోటర్ కాలడం గాని ట్రాన్స్ఫార్మర్ కాలడం గాని జరగదు అన్నారు.అదేవిధంగా మీ యొక్క ట్రాన్స్ఫారం దగ్గర సిబ్బందికి తెలియకుండా ఎలాంటి పనులు చేయకూడదు చేసిన యెడల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది కావున అలాంటిది చేయకుండా మీ యొక్క సిబ్బందికి తెలియపరచాలని




అదేవిధంగా మీ యొక్క ఇంటి దగ్గర దండం కట్టడానికి ఐరన్ వైర్లు వాడడం గాని చేయకూడదు. చేసిన యెడల విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరుగుతుంది. కావున అలాంటిది జరగకుండా భద్రత తీసుకోవడం అవసరం. ఈ యొక్క కార్యక్రమంలో రాయపర్తి ఏ.ఈ.ఈపెద్ది రవళి సబ్ ఇంజనీర్ ,విక్రమ్ లైన్మెన్ ,వెంకన్న రమేష్ మహేష్ శేఖర్ సిబ్బంది కార్యక్రమంలో రైతులు యాకూబ్ , వెంకన్న భాస్కర్ బిక్షం రాజు రమేష్ బక్షిత్ ఆయా రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూరు, జులై 15 ( ప్రజా జ్యోతి ) :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. పలు కార్మిక సమస్యలపై



మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖున ఇచ్చినట్టుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల 5వ తారీఖున వేతనాలు అందించాలని కోరారు. రెండు నెలలు మూడు నెలలకోసారి వేతనాలు ఇవ్వడం వల్ల ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. సబ్బులు, కొబ్బరి నూనెలు ఇతర రక్షణ సామాగ్రి అందించాలని వారు కోరారు. ప్రతినెల పిఎఫ్ చెల్లించాలని, ఈఎస్ఐ కార్డు అందించాలని రవి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ వీలైనంత తొందరలో ఈ సమస్యలు పరిష్కరణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ యూనియన్ తొర్రూర్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, కరెంటు సోమయ్య, నరసింహ, యాకయ్య ,నరేష్, రాజు, మహేష్ ,శ్యామ్, వెంకన్న, యాకయ్య ,వెంకన్న, ఎల్లయ్య, మురళి ,నరసమ్మ ,ఉపేందర్ వెంకన్న ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

### నాలుగు మంది అరెస్ట్

### - ఖాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



**హసన్‌పర్తి, జూలై -15 (ప్రజాజ్యోతి):** డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో కార్డియాలజిస్ట్ డా. అల్లాడి సృజన్, అతని తండ్రి మధుసూదన్, తల్లి పుణ్యవతి, ఇన్‌స్టాగ్రామ్ ప్రమోటర్ బానోత్ శృతి అనే నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.ఆయన చెప్పిన వివరాల ప్రకారం.డా. సృజన్ హన్మకొండలో మెడికవేర్, వరంగల్‌లో ఎంజీఎం ఆసుపత్రుల్లో హృద్రోగ వైద్యుడిగా పనిచేస్తున్నాడు. 2017లో ప్రత్యూషను వివాహం చేసుకున్నాడు. వివాహ సమయంలో రూ.30 లక్షలు, బంగారం, కారు లాంటి వరకట్నం తీసుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు ఏడు సంవత్సరాల వయస్సు కాగా, చిన్నకూతురు ఏడు నెలలు మాత్రమే.కొంతకాలంగా సోషల్ మీడియా ప్రమోషన్ కోసం సృజన్ బానోత్ శృతిని ఆసుపత్రికి పిలిపించి ఇంటర్వ్యూలు చేయించేవాడు. దీంతో శృతితో సన్నిహితంగా మెలుగుతున్నాడు. ఈ వ్యవహారం విషయమై ప్రత్యూష ఆయనను ప్రశ్నించగా, కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవి. సృజన్ తల్లిదండ్రులు కూడా తమ కుమారుడికి మద్దతుగా ఉండేవారని పోలీసులు తెలిపారు.గత శనివారం సృజన్ తల్లిదండ్రులు మనవళ్లను తీసుకుని బంధువుల వద్దకు వెళ్లగా, ఆదివారం సాయంత్రం తిరిగి వచ్చారు. అప్పటికే సృజన్, ప్రత్యూష మధ్య శృతి వ్యవహారంపై వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కోపంతో ప్రత్యూష పై అంతస్తులోని గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంది. చాలా సేపటికీ స్పందన లేకపోవడంతో తలుపులు పగలగొట్టి చూడగా ఆమె చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని ఉన్నట్లు గుర్తించారు.తక్షణమే ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి తరలించినా అప్పటికే ఆమె మృతిచెందినట్టు వైద్యులు ధృవీకరించారు.ఈ దర్యాప్తులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు, ఎస్ఐ లు దేవేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాల రంజీత్ నియామకం

**వరంగల్ సిటీ, జూలై 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన పాల రంజిత్ నియమితులయ్యారు. మంగళవారం బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశంలో పాల రంజిత్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి,హక్కుల కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం పాల రంజిత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి పదవి రావడానికి కృషిచేసిన బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్, రాష్ట్ర ప్రధాన




కార్యదర్శి వాసం సురేష్, మహిళా రాష్ట్ర కన్వీనర్ గుంటి స్వప్న, రజిత, సంజీవ్ కుమార్ తదితరులకు రంజిత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

### బీసీల సింహాగర్జన కు తరలిన టిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతి:** మళ్లీ బీసీ లను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోందిబీసీలకు '42 శాతం' రిజర్వేషన్లకు మద్దతుగా మంగళవారం బీ ఆర్ ఎస్ పార్టీ హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్న సింహగర్జనకు రాయపర్తి మండలం నుండి బయలుదేరిబీఆర్ ఎస్ పార్టీ బీసీ నాయకుల ఆధ్వర్యంలోఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమం లో పాల్గొని రాష్ట్రమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసినరాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావురాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ములుగురి పున్నమయ్య, కుక్కల భాస్కర్, చిన్నల రాజబాబు, భాషబోయిన సుధాకర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు



సాయి గౌడ్, కత్తి సోమయ్య, మాకినేని కృష్ణ రావు, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఊళ్లేంగాల సుధాకర్, నందనబోయిన సాంబాశివ, చెన్నబోయిన యాకయ్య, పుట్ట అశోక్, పుట్ట రాజు, మల్లంపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి

### -ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

### -వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి జూలై 15 ప్రజా జ్యోతి:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారంరాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో వనమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని వృక్షో రక్షతి రక్షితః అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు,ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు,



ఎంపీడీవో కిషన్ స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కామ్యా నాయక్ సీనియర్ నాయకులు యాదగిరి, నంగునూరు అశోక్ మహేందర్ రెడ్డి, నరసింహమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మునిత,కృష్ణమాచారినాయకులు పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన టీపీసీసీ ఎస్సీ ఉపాధ్యక్షుడు బందెల

**హసన్ పర్తి, జూలై -15(ప్రజాజ్యోతి):** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మంత్రి వివేక్‌కు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవికితననుపరిశీలించాల్సిందిగామంత్రిని కోరారు.స్పందించిన మంత్రి వివేక్, కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ విశ్వాసంగా పనిచేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు దక్కుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉసిల్ల నర్సింగరావు, కొండల్ రెడ్డి, శివాజీ, మహేష్,



దేవేందర్, కిరణ్ సాయి, గణేష్, ప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆవు మృతి

ఎల్కతుర్తి జూలై 15 (ప్రజాజ్యోతి)



ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన రైతు రవి కి చెందిన ఆవు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన మంగళవారం మృతి చెందింది.ఏడాది క్రితం ట్రాన్స్ఫార్మర్ గద్దె నిర్మాణం పూర్తయినా ట్రాన్స్ ఫార్మర్ మార్చలేదు. ప్రమాదం పొంచి ఉన్న విషయాన్ని రైతులు అధికారులకు చెప్పినా పట్టించుకో లేదని రైతు ఆవేదన చెందాడు.ట్రాన్స్ ఫార్మర్ కింది గద్దె నుండి ఏర్పాటు చేసిన పై గద్దెకు మర్చితే ప్రమాదం జరుగకపోవు ఆవు మృతి చెందాకా పోవు అని అన్నారు. మృతి చెందిన ఆవు అరువై వేయిల రూపాయిలు వుంటుందని తెలిపారు.నిర్లక్ష్యంగా వున్నా విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

## పాఠశాల గుండా అనుమతి లేని డ్రైనేజ్ నిర్మాణం

**- ఆర్జీ-3 సింగరేణి యాజమాన్య వైఖరి**

**పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం**



**రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల గుండా డ్రైనేజ్ కాలువ వేసేందుకు సింగరేణి యాజమాన్యం చేపట్టిన చర్య విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళనను కలిగిస్తోంది. స్థానిక రత్నపూర్ గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోకుండా, పాఠశాల ప్రాంగణాన్ని దాటి మురుగు నీరు పారేలా నిర్మాణం చేపట్టిన సింగరేణి వ్యవహారశైలి ప్రజాస్వామ్య పరంగా విమర్శలకు దారితీస్తోంది. సింగరేణి నిర్మించిన ఆర్%ఆ%ఆర్ కాలనీల నుండి విడుదల అయ్యే మురుగు నీటిని వరద కాలువకు అనుసంధనిస్తూ ఆర్జీ-3 సింగరేణి యాజమాన్యం చెప్పటిన నిర్మాణంతో పిల్లలు చదువుకునే స్థలంలో మురుగు నీటి ప్రవాహం ఏర్పడితే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో నీరు పాఠశాలలోకి చేరే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "పాఠశాలలే పిల్లల భవిష్యత్‌కు పునాది. అలాంటి ప్రాంగణాల్లో మురుగు కాలువలు ఎలా వేస్తారు?" అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక పరిపాలన అధికారులతో చర్చించకుండా, ప్రజల అభిప్రాయాలు పట్టించుకోకుండా సింగరేణి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్న తీరుపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఇప్పటివరకు సింగరేణి నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాకపోగా, పనులు కొనసాగుతుండటం మరింత ఆగ్రహానికి దారితీస్తోంది. అధికారులు నిశ్చలంగా ఉండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి ముప్పు

**రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి) :**

డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి ముప్పు అని, వాటికి యువత దూరంగా ఉండాలని మంథని సీఐ బి.రాజు పేర్కొన్నారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో మంగళవారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, ట్రాఫిక్ నియమాలు, డయల్ 100 వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రామగిరి పోలీస్ శాఖ ప్రత్యేక సదస్సును నిర్వహించింది. మంథని సీఐ బి. రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ టీ. శ్రీనివాస్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటి నుంచి ఎలా జాగ్రత్త పడాలో, బ్యాంకింగ్ ఫ్రాడ్లు, ఫోన్/ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల గురించి ప్రజలకు వివరించారు. అనుమానాస్పద లింకులు, అపరిచితుల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. అలాగే, గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల వినియోగం యువతను ఎలా బానిసలుగా మారుస్తోందో, వాటి వల్ల ఆరోగ్యానికి, భవిష్యత్తుకు ఎలాంటి ప్రమాదాలు ఉంటాయో వివరించారు.

# నివాళులు అర్పించిన చల్లా..

**పరకాల, జూలై 15,(ప్రజా జ్యోతి):**

పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి, తాజా, మాజీ కౌన్సిలర్ చందుపట్ల తిరుపతి రెడ్డి తల్లి చందుపట్ల రాధమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. పరకాల మండలం నాగారం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బొమ్మరాజు రాజమ్మ కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్



అధ్యక్షులు బొజ్జమ్ రవి తండ్రి సారయ్యను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం





**దామెర, జూలై 15,(ప్రజా జ్యోతి):**

హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం దామెర మండలంలోని లాదెళ్ల రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 52 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకో వాలని తెలిపారు.

ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ. గంగాధర్, సతీష్, శ్రీకాంత్, నర్సింహా చారి, కిట్స్, వరంగల్ విద్యార్థి జి. వర్షిత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ**

**-సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి-వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -15:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, గర్భిణీ మహిళల ఆరోగ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

